తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
25 మార్చి 2026
పేజీలు : 12
Follow :

# టీబీ రహిత సమాజమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి, టౌన్ మార్చి 24 (జనం సాక్షి) సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి టీబీ రహిత తెలంగాణ సాధనలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి సబ్ సెంటర్ వద్ద మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రావీణ్య జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించడంతో పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 100 రోజుల 'టి బి ముక్త్ భారత్ అభియాన్ జ2.0' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ, టీబీ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా దీన్ని నిర్మూలించడం సాధ్యమని తెలిపారు. "టీబీ ముక్త్ భారత్" లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాయని పేర్కొన్నారు. జిల్లాలో మే 15 వరకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో టీబీ అధికంగా ఉన్న ప్రాంతాలను ఇప్పటికే గుర్తించి, ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో ఇంటింటికీ సర్వేలు నిర్వహించి 14 సంవత్సరాల పైబడిన వారితో పాటు గర్భిణీలు, రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు ప్రత్యేకంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికతతో కూడిన మొబైల్ ఎక్స్-రే యంత్రాల ద్వారా వెంటనే ఫలితాలు అందజేసి, అవసరమైన వారికి తక్షణమే చికిత్స, ఉచిత మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని, నిర్లక్ష్యం చేయకుండా పూర్తి స్థాయి చికిత్స తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని టీబీ నివారణపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వసంత్ రావు, జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డాక్టర్ అరుణకుమారి, కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి వైద్య సిబ్బంది, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. లోపలి పేజీల్లో..



# దరఖాస్తులు పరిష్కరించడంలో తహసిల్దార్లకు చిత్తశుద్ధి అవసరం

- రెవెన్యూ శాఖ అధికారులు పారదర్శక పాలన కోసం పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 24 (జనం సాక్షి ): జిల్లాలో భూభారతి దరఖాస్తుల పరిష్కరించడానికి తాసిల్దారులకు చిత్తశుద్ధి అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నుండి భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, ఓటర్ జాబితా తయారీ, ఇతర రెవెన్యూ సమస్యలపై గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. భూభారతి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడంలో తహసిల్దారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. రెవెన్యూ శాఖలో పారదర్శకత పాలన కోసం అధికారులందరూ పాటుపడాలన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, భూభారతి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలకు వెనకాడబోమని తహసీదార్లను ముక్తకంఠంతో హెచ్చరించారు. మండలాల వారీగా భూభారతి, ప్రజావాణి ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయో వాటన్నింటినీ శాశ్వతంగా పరిష్కరించి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలన్నారు. ఓటర్ జాబితా తయారీ అన్ని శాఖల సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని సొంత నిర్ణయాలకు తావు లేదన్నారు. గూగుల్ మీట్లో ఆర్డీవోలు,తాసిల్దార్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఎద్దు మృతి



నారాయణఖేడ్, మార్చ్ 24 (జనం సాక్షి)
పిడుగు పడి ఎద్దు మృతి చెందిన సంఘటన నారాయణఖేడ్ మండలం అక్షై తండా లో చోటుచేసుకుంది.

కుటుంబ సభ్యులు తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణఖేడ్ మండలం అక్షైతండా చెందిన జాదవ్ వాసు రాము నాయక్ అనుకోకుండా నష్టం జరిగింది. మంగళవారం మధ్యాహ్నం సమయంలో తండాలో ఒక్కసారిగా వర్షం పడుతూ మెరుపులు రావడంతో పిడుగు పడడంతో వారి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఆయనకు రెండు ఎద్దులు ఉండడం ఒక ఎద్దు చనిపోవడంతో కుటుంబం కన్నీరు పెట్టుకున్నారు.వారు నిరుపేద కుటుంబం కావడంతో వారికి ప్రభుత్వం ఆదుకొని సహాయం చేయాలని గ్రామస్తులు కుటుంబ సభ్యులు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని కోరుతున్నారు.



# హత్యా..! అనుమానాస్పదమా..?

- విషప్రయోగం చేసి చంపారంటూ పోలీసులకు ఫిర్యాదు

హత్నూర, మార్చి 24 (జనం సాక్షి) అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని లింగాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది. విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామానికి చెందిన నాయికోటి ప్రభు కిరణ్ (20) అదే గ్రామానికి చెందిన తన స్నేహితుడు శివతో కలిసి సోమవారం ఉదయం ఇంటినుండి బయటకు వెళ్ళారు. అక్కడ ఏం జరిగిందో తెలియదు గానీ అపస్మారక స్థితిలో ఉన్న కిరణ్ ను తిరిగి సాయంత్రం తన ఇంట్లో పడుకోబెట్టారు. ఎంతకీ తేరుకోకపోవడంతో చికిత్స కోసం ఎమ్మెన్నార్ ఆసుపత్రికి తరలించారు. మిగతా5లో

# ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించండి



- వర్షాధారిత పథకంతో రైతులకు ఆధునిక సాయం
- నల్లవెల్లిలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య క్షేత్ర పర్యటన

సంగారెడ్డి, మార్చి 24 (జనం సాక్షి)
నేడు అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రైతులకు సూచించారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవెల్లి గ్రామంలో అమలవుతున్న వర్షాధారిత అభివృద్ధి పథకాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పరిశీలించి, మిగతా2లో

# ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలి

## సిపిఎం ఆధ్వర్యంలో ఉపాధి హామీలులతో ముఖాముఖి

సంగారెడ్డి టౌన్ మార్చి 24 (జనం సాక్షి)
మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి గ్రామీణ పేదలకు ఉపాధిని దూరం చేసేందుకే విబిజి రాంజీ ని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నర్సింలు అన్నారు. సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మండలం పసల్వాది కులబ్ గురు గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను సిపిఎం ఆధ్వర్యంలో ఉపాధి హామీ ముఖాముఖి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నర్సింలు మాట్లాడుతూ 2005లో కేంద్రంలో యూపీఏ వన్ ప్రభు త్వానికి వామపక్షాల మద్దతు ఇవ్వడం వలన ఉపాధి హామీ చట్టం వచ్చిందని, 2006 నుండి 2014 వరకు ఉపాధి హామీ పనుల వల్ల కూలీలకు ఇబ్బందులు లేకుండా కొనసాగాయని అన్నారు. 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీని నిర్వీర్యం చేయడం కోసం కుట్రలు పన్నిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయించాల్సింది పోయి 60 శాతం కేటాయి స్తానని, రాష్ట్ర ప్రభుత్వాలపై 40 శాతం నిధుల భారాన్ని మోపి ఉపాధిని ఎత్తేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని అన్నారు. 6 వారాల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండుటెండలో పనిచేస్తు న్నటువంటి కూలీలకు బొబ్బలెక్కిన గాయాలైన మెడికల్ కిట్లు లేకపోవడం ఇబ్బందిగా మారిందని అన్నారు. పని ప్రదేశంలో గ్రామ కార్యదర్శులు మంచి నీళ్లను ఏర్పాటు చేయాలని జీవోలు ఉన్నప్పటికీ గ్రామ కార్యదర్శులు పట్టించుకోవడంలేదని వెంటనే మంచినీటిని సరఫరా చేయాలని అన్నారు. ఉపాధి హామీని రక్షించు కోవడానికి మార్చి 25న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ఉద్యమంలో కూలీలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బి, శ్రీనివాస్ నాయకులు నర్సమ్మ యాదగిరి, మల్లేశం, సురేష్ కమలాంబ సునీత అనిత పాల్గొన్నారు.



## బడ్జెట్‌లో హామీలకు మొండి చెయ్యి...

### - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు



సదాశివపేట మార్చి 24(జనం సాక్షి)
బడ్జెట్ లో మరొక్కసారి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు మొండి చేయి చూపించిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-2027 బడ్జెట్ ను బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ బడ్జెట్ ప్రజలను మోసం చేసేలా ఉందని, నిధుల కేటాయింపులో స్పష్టత లేదని ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, రైతులు మరియు పెన్షనర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని ఇది కేవలం హామీలకే పరిమితమైన బడ్జెట్ అని విమర్శిం చారు. ఇటీవల్లే అసెంబ్లీలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు,420 హామీలల్లో ఒకటి బడ్జెట్లో ప్రతిఫలించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. మహిళలకు రూ 2500, విద్యార్థినులకు స్కూటీలు, తులం బంగారం ఇస్తామని గుండు సున్నా కేటాయించారంటూ బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహించారు. రైతన్నలను దగా చేశారని రూ. 15 వేల రైతు భరోసా, రూ. 500 పంట బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టకపోవడం ద్వారా ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, ఈ బడ్జెట్ కేవలం ప్రకటనలకే పరిమితమైందన్నారు. ప్రభుత్వం వెంటనే తన విధానాన్ని మార్చుకొని పథకాల అమలుపై దృష్టి సారించాలని లేకపోతే ప్రజల తరపున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## టీసీఎల్ పరీక్షలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

నంగునూరు, మార్చ్ 24, (జనం సాక్షి) : టీఈడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీసీఎల్ పరీక్ష లో నంగునూరు మండలం పాలమకుల గ్రామంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచిన సందర్భంగా సోమవారం రోజు సాయంత్రం రవీంద్ర భారతి, హైదరాబాద్‌లో నేషనల్ 3వ ర్యాంక్ సాధించిన విద్యార్థిని జి.చైత్ర 1వ తరగతి అమ్మాయికి దీపక్ జాన్ తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ రాయ్ కన్నాంజర ,టీసీఎల్ నేషనల్ డైరెక్టర్ లిబి బెంజమిన్ ,టీడీఎస్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా బహుమతిని, 6 గురు విద్యార్థులకు. క్యాష్ అవార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. వర్గీస్ డైరెక్టర్ పబ్బోజు సత్యం,టోజిన్, రాకేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించండి

రైతులకు అందిస్తున్న ఆధునిక పరికరాలు, రాయితీల వినియోగాన్ని క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా రైతు కుర్మ కొమురయ్య కూరగాయల పొలాన్ని పరిశీలించి, పథకం కింద అందించిన వ్యవసాయ పరికరాల వినియోగాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ పథకం ద్వారా రైతులు పొందుతున్న లాభాలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు, ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు. వర్షాధారిత అభివృద్ధి పథకం కింద మొత్తం 115 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 32.10 లక్షల విలువైన రాయితీలు మరియు వ్యవసాయ పరికరాలు అందజేసినట్లు తెలిపారు. ఇందులో ప్లాస్టిక్ క్రేట్లు, వర్మీ బెడ్స్, తేనెటీగల పెంపక బాక్సులు వంటి పరికరాలు ఉన్నాయని తెలిపారు. రైతులు సమగ్ర వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ అధిక లాభాలను సాధించాలని కలెక్టర్ సూచించారు. అలాగే రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసుకొని, సమిష్టిగా పంటల విక్రయం చేయడంతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తులను మార్కెటింగ్ చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సమీకృతంగా వినియోగించుకుంటే రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఉషారాణి, మండల రెవెన్యూ అధికారి పరమేశ్వర్, ఉద్యాన అధికారులు మౌనిక, అనూష, వ్యవసాయ అధికారి, హెచ్ఈఓలు విట్టల్, స్వామి, ఏఈ హౌసింగ్, సర్పంచ్ రాణి సురేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## డిమాండ్ల సాధనకై జర్నలిస్టులు తరలి రావాలి

సిద్దిపేట, మార్చి 24 (జనంసాక్షి)
జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు తలపెట్టిన ఛలో సమాచార భవన్ కార్యక్రమానికి జర్నలిస్ట్ మిత్రులందరూ భారీ సంఖ్యలో తరలి రావాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ రెడ్డి మంగళ వారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. హలో జర్నలిస్ట్....చలో హైదరాబాద్ .....అనే నినాదంతో కలం గలశీ ఒక్కటై జర్నలిస్టులంతా కదలాలని పిలుపు నిచ్చారు. ఇండ్ల స్థలాలు ఇవ్వాలంటూ, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే ఇవ్వాలంటూ, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలని,చిన్న మధ్య తరహా పత్రికలను ఎంపానల్ మెంట్ జాబితాలో చేర్చాలనే పలు డిమాండ్లతో చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.



## శ్రీ రాములపల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



కోహెడ మార్చి 24 (జనంసాక్షి):
మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా సుమారు రూ. 16 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం సర్పంచ్ పోలు శ్రీనివాస్ ప్రారంభించారు. సిసి రోడ్లను ఎస్సీ కాలనీ అలాగే ఎస్టీ కాలనీలో నిర్మాణం చేపడుతున్నామని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని, గ్రామంలో అవసరమైన మౌలిక వసతులు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. రోడ్ల పూర్తయితే రాకపోకలు సులభతరం అవుతాయని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిట్యాల సంపత్, గజ్జేల పద్మ- బాల్ రెడ్డి, జాగిరి లక్ష్మీనారాయణ,గజ్జేల అనిత-రాజు, కొడముంజ సునీల్, చిట్యాల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ముంజ శివ సాయి గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ వేముల శ్రీధర్, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 28న జాతీయ లోక్ అదాలత్

### కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి, మార్చ్ 24 (జనం సాక్షి)
చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న కేసులలో కక్షిదారులు పరస్పర అవగాహనతో రాజీ పడేందుకు లోక్ అదాలత్ దోహదపడుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ... క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకునేందుకు లోక్ అదాలత్ ఒక మంచి అవకాశమని తెలిపారు. అనవసర వివాదాలకు దూరంగా ఉండి, జీవితాలను ఇబ్బందులకు గురి చేయకూడదని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నమోదై, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న, రాజీ కుదుర్చు కోవడానికి అవకాశం ఉన్న కేసులలో కక్షిదారులు పరస్పర అవగాహనతో రాజీ పడేందుకు లోక్ అదాలత్ దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 28న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజీ పడదగిన కేసులు:క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు తదితరాల్లో ఇరువర్గాల సమ్మతితో రాజీ కుదుర్చునే ఆకాశము ఉందన్నారు. సైబర్ నేరాల విషయంలో, బాధితులు కోల్పోయిన డబ్బులను తిరిగి పొందేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రూ. 25,000/- కంటే తక్కువ మొత్తాన్ని కోల్పోయిన సందర్భంలో లోక్ అదాలత్ లో ఫిర్యాదు చేసి, కోర్ట్ అనుమతితో ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే రీఫండ్ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి అధికారులు నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించాలని సూచించారు.

# వడ్డెరసంగం కార్పొరేషన్ ఏర్పాటు కోసం అసెంబ్లీ ముట్టడి, అరెస్ట్





కల్వకుర్తిరూరల్,మార్చి24,జనంసాక్షి:-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయనందున, తెలంగాణ వడ్డెర సంఘం కోసం నిధులు రూ. 1000 కోట్లు మంజూరు చేయాలి, వడ్డెరను బీసీ జాబితా నుండి ఎస్టీ జాబితాలో చేర్చాలి, కర్ణాటక మాదిరిగా తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూతెలంగాణ వడ్డెర సంఘం, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి చేయడం జరిగింది.ఈ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులను పోలీసులుఅరెస్టు చేసి బేగంబజార్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.104 మంది తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలకు తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం తరఫున మెమొరండం ఇవ్వడం జరిగింది అయినా కూడా ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రస్తావించకపోవడంతో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు దేవరాజు,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మ,రాష్ట్ర కార్యదర్శి విజయ,రాష్ట్ర మహిళా కార్యదర్శి మల్లీశ్వరి,గ్రేటర్హైదరాబాద్ అధ్యక్షులు తిరుపతయ, రాష్ట్ర కోశాధికారి గుర్రం శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహిళలు పద్మ,వివిధ జిల్లాల నుంచి వచ్చిన వడ్డెర సంఘం నాయకులు, కొమరమ్మ, సుధాకర్, రామాంజనేయులు, రాజ్యలక్ష్మి, వెంకన్న,డి రాజు,శ్రీనివాస్,అంకారావు, తదితరులు పాల్గొన్నారు.



## పేటలో వైభవంగా శ్రీరామనవమి ఉత్సవాలు

పెద్ద శంకరంపేట మార్చి 24 (జనం సాక్షి)

శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేటలో సీతారాముల పల్లకి సేవ వైభవంగా జరిగింది. రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిపై సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాల నుంచి పట్టణ ప్రవీదుల గుండా పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు సీతారాముల పల్లకి సేవకు మంగళహారతులతో స్వాగతం పలికారు. అధిక సంఖ్యలో భక్తులు భజనలు కీర్తనలు చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు ఆలయ కమిటీ బాధ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సునీత లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలభిషేకం



చిలప్ చేడ్,24మార్చి జనంసాక్షి :నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అసెంబ్లీలో రైతుల పక్షాన గొంతు ఎత్తి సింగూర్ జలాల గురించి మాట్లాడి సింగూర్ నుండి ఘనాపూర్ ఆయకట్టు రైతుల పంటల సాగు కొరకు నీటిని విడుదల చెయ్యాలని అసెంబ్లీలో మాట్లాడి రైతుల ప్రయోజనాల కోసం సింగూరు నీటి విడుదల చెయ్యాలని అసెంబ్లీ సాక్షిగా రైతుల కొరకు గలమెత్తగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతుల పంట పొలాల కొరకు సింగూరు నుండి విడుదల చేయాలని సూచించడంతో చిలప్ చేడ్ మండల రైతుల పక్షాన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిల్, మండల నాయకులు దుర్గరెడ్డి, గోపాల్ రెడ్డి, సయ్యద్ ఉస్సేన్,వీరస్వామి, సంగగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మానసిక ఎదుగుదలలేని 12 సంవత్సరాల శివమ్మ కోసం

### - మెడికల్ సూపర్డెంట్‌కి వినతి పత్రం అందజేసిన అధ్యక్షులు మంగి ఆంజనేయులు

నాగర్ కర్నూల్, మార్చి 24 (జనంసాక్షి): ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ నాగర్ కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో మెడికల్ సూపరెండెంట్ కి వినతి పత్రం అందజేసిన అధ్యక్షులు మంగి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు భాను ప్రకాష్, జనరల్ సెక్రటరీ ఆనంద్ సింగ్, కార్యదర్శులు బోనాసిరాజు, సుధాకం ఆచారి, 01/01/2012 రోజున పుట్టిన నుండి నేటి వరకు ఎమ్. శివమ్మ, తండ్రి స్వామి, బిజినపల్లి ఎస్సీ మాదిగ)అనే అమ్మాయికి మానసిక ఎదుగుదల లేనందున ఆరోగ్యం దృష్టా తమ పాప మానసిక ఎదుగుదల లేదు కాబట్టి మెడికల్ హెల్త్ సర్టిఫికెట్ ఇచ్చి తను భవిష్యత్తుకు తోడ్పడాలని కోరుతూ గత ఆరు సంవత్సరాలుగా మెడికల్ హెల్త్ సర్టిఫికెట్ ఇవ్వనందున సూపర్ ఇండెంట్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా అమ్మాయికి హెల్త్ సర్టిఫికేట్ ఇప్పించి తద్వారా ప్రభుత్వ సహాయ సహకారాల కోసం అమ్మాయి భవిష్యత్తుకు తోడ్పాలని విజ్ఞప్తి చేశారు.

## పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

చిలప్ చేడ్,24మార్చి జనంసాక్షి : మండల పరిధిలోని సోమక్కపేటలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టికాల కార్యక్రమని మండల పశు వైద్యాధికారి డా.వినోద్ కుమార్, సర్పంచ్ దుర్గచలం ఆధ్వర్యంలో ప్రారంభించటం జరిగింది. పశు పోషకులకు మీ పశు వైద్య అలాగే పశు సంవర్ధక శాఖ వారి విజ్ఞప్తి మేరకు ఈ నేల మార్చి 10 నుండి ఏప్రిల్ 9 వరకు గేదెలకు పశువులలో ఉచితంగా గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలను ఇవ్వడం జరుగుతుంది. పశు వైద్య సిబ్బంది ముందుగా నిర్ణయించిన తేదీల వారిగా గ్రామాలకు వచ్చి ఉచితంగా టీకాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది యాదయ్య, నరసింలూ, శంకర్, సంగారెడ్డి, రైతులు నవీన్ రెడ్డి పాల్గొన్నారు.



## గ్రామంలో సిసి రోడ్లకు భూమి పూజ

అయిజ జనం సాక్షి :

అయిజ మండల మేడికొండ గ్రామంలో అంచనా రూ.10 లక్షల వ్యయంతో బొగ్గులకారందొడ్డి నుండి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను సర్పంచ్ లైజమ్మ మంగళవారం ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తామని అన్నారు. రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మి కాంతారావు,ఉప సర్పంచ్ రాధా తిమప్ప వార్డు మెంబర్లు, చెనక పెద్దయ్య, చెనక చంద్రన్న, రాజు, ప్రభాకర్ మరియు త్యారాక రాముడు, మోహన్ రెడ్డి రామకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే

### - బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్ అంతక్రియలకు మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

మహమ్మదాబాద్,మార్చి24 జనంసాక్షి :

బిఆర్ఎస్ పార్టీ నాయకుడివి అంతక్రియలో పాల్గొన్న,మాజీ ఎమ్మెల్యే మండలంలోని,గాధిర్యాల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆరోవ,వార్డ్ మెంబర్ హరిజన్ చిన్న హమ్మయ్య,మేస్త్రి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు సోమవారం నాడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మంగళవారం నాడు తమ నివాసానికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించి పార్థివ్ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృత్యుని యొక్కకుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,గ్రామ సర్పంచ్ టి మణికమ్మ, ఉపసర్పంచ్,ఇ హన్మంత్ గౌడ్,మాజీ సర్పంచ్,పి వెంకట్రామిరెడ్డి హామీ ఇచ్చారు.హమ్మయ్య అంత్య క్రియలకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి5000,సర్పంచ్ మాణిక్యమ్మ,మాజీ సర్పంచ్ పి వెంకట్రాంరెడ్డి, ఆధ్వర్యంలో పోగుచేసిన,20000/నగాదును కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇ హనుమంత గౌడ్,మండల అధ్యక్షుడు కే.నారాయణ,టీపీసీసీ ఆర్గనైజర్,ఇ రాములు వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ బిఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చి అంతక్రియలో పాల్గొన్నారు.



# రాష్ట్ర రాష్ట్రసాఫ్ట్ బాల్ పోటీలు గీతా స్కూల్‌కు తృతీయ బహుమతి

తూప్రాన్ మార్చి 24 (జనం సాక్షి):

69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో జరిగిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో తృతీయ స్థానం పొందిన అండర్ -14 మెదక్ జిల్లా జట్టులో అద్భుత ప్రతిభ కనబరచిన గీతా స్కూల్ విద్యార్థులు యన్. మహిత్ మరియు యన్. నాగ శ్రీకర్ లను పాఠశాల కరెస్పాండెంట్ పి. రామాంజనేయులు, చైర్ పర్సన్ పి. ఉష విద్యార్థులను అభినందించారు. తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్, వ్యాయామ ఉపాధ్యాయులు శైలెందర్, కరుణాకర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## మృతుని కుటుంబానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆర్థికసాయం



వెల్దండ మార్చి 24 (జనంసాక్షి) : వెల్దండ మండలంలోని హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో చెర్కూర్ గ్రామానికి చెందిన దొడ్ల రమేష్ (36) మృతి చెందారు. అతని కుటుంబాన్ని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 10 వేల రూపాయలు అందజేశారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని, వారి పిల్లల చదువులకు సహకరిస్తామని ఆయన తెలిపారు. అనంతరం జాతీయ రహదారిపై నిత్యం జరుగుతున్న ప్రమాదాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి, రోడ్డు ప్రమాద నివారణకు నాకు చర్యలు తీసుకో వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివా సులు, రాగాయపల్లి సర్పంచ్ వెంకటయ్య, నాయకులు భీమయ్య గౌడ్, నరసింహ, మైసయ్య, శ్రీను నాయక్, లాలయ్య , కొండల్, రమేష్, అలీలుద్దీన్, జంగిలి ఆనంద్, బాలకృష్ణ ,శివ, గణేష్, భరత్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం హర్షణీయం

**- టీ.పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి భోజరాజు ప్రశాంత్**



కల్వకుర్తిరూరల్, మార్చి 24, జనంసాక్షి: తెలంగాణలోని న్యాయవాదుల చిరకాల వాంఛ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లుకు రాష్ట్ర క్యాబినెట్ సోమవారం ఆమోదం తెలపడం హర్షణీయమనీ టీ.పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి భోజరాజు ప్రశాంత్ అన్నారు. కల్వకుర్తిలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యలను కట్టడి చేయడంతో పాటు వారికి రక్షణ భద్రత కల్పించేందుకు ఈ బిల్లును రూపొందించారని అన్నారు. అదేవిధంగా గతంలో జరిగిన అడ్వకేట్ల హత్యల, దాడుల నేపథ్యంలో న్యాయవాదులకు తగిన భద్రత కల్పించాలని సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో చారిత్రకమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు,ఈ బిల్లును ఆమోదింప చేయాలని లక్ష్యంతో టీ.పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పలుమార్లు వినతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా న్యాయవాదులు, అలంపూర్ బార్ అసోసియేషన్ నుండి సెక్రటేరియట్ కార్యాలయం వరకు చేసిన న్యాయవాదుల పాదయాత్ర ,అదేవిధంగా న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలను పరిగణలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,క్యాబినెట్ మంత్రులకు టి.పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం

**- సద్వినియోగం చేసుకోవాలి**
**- సబ్ కలెక్టర్ ఉమా హారతి**




నారాయణఖేడ్ మార్చి 24 (జనం సాక్షి) నారాయణఖేడ్ పట్టణంలో మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, మహిళా సాధికారత కేంద్రం, బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ డివిజన్ సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, మాట్లాడుతూ, మహిళల సాధికారతకు ఉపాధి ఎంతో కీలకమని పేర్కొన్నారు. కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందడమే కాకుండా ఆర్థికంగా స్వావలంబన సాధించగలరని తెలిపారు. ఈ శిక్షణ కేంద్రం మహిళల ప్రతిభను వెలికి తీసి, చిన్న స్థాయి వ్యాపారాలను ప్రార ంభించేందుకు దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి కె. లలిత కుమారి మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సాధికారత కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అదనంగా, ఆడపిల్లల ప్రాముఖ్యతను తెలియజేస్తూ మొక్కలు నాటే కార్యక్ర మాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యా వరణ పరిరక్షణతో పాటు ఆడపిల్లల సంరక్షణ, ప్రోత్సా హం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శ్రీమతి ఎన్. సుజాత , జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయ కర్త పల్లవి, బాలసదనం సూపరింటెండెంట్ శ్రీమతి విజయ, అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, శిక్షణ సిబ్బంది, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## పాలెంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ



నాగర్ కర్నూల్, మార్చి 24 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. పాలెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ, ప్రతి సంవత్సరము మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి (టీబీ) దినోత్సవంగా జరుపుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బాదం రాజేశ్వర్, హెల్త్ సూపర్వైజర్ గోవిందు, సుజాత, ఏఎన్ఎం గజవర్ధనమ్మ, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, ఆరోగ్య శాఖ సిబ్బంది వెంకటమ్మ, యాదమ్మ, సంధ్య, విజయ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైనుద్దీన్, ఫిజికల్ డైరెక్టర్ శివలీల, ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు బోనాసి జయమ్మ, విజయ, లీల, పార్వతి, వరలక్ష్మి, కొట్టాలగడ్డ, గుడ్ల నర్వ ఆశా వర్కర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నేతల అరెస్టు అప్రజాస్వామికం

**- ఉద్యోగ క్యాలెండర్,ఫీజు బకాయిలు చెల్లించాలి : దారమోని గణేష్**

కల్వకుర్తిరూరల్,మార్చ్ 24,జనంసాక్షి: కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ కల్వకుర్తి యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్,బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుషిపాకుల రామకృష్ణ, బిఆర్ఎస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఐల శేఖర్ గౌడ్, బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు వీరాపాకుల నాగరాజు, కంఠం రవి లను అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బడ్జెట్లో నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం, ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీ లలో మహిళా యువతకు ఇస్తామని స్కూటీలను బడ్జెట్ కేటాయింపుజరగకపోవడం పట్ల అదేవిధంగా రాష్ట్రంలో వేల కోట్లు పేరుకుపోయిన విద్యార్థుల ఫీజు బకాయిలకు బడ్జెట్లో అంతంత మాత్రం కేటాయించడం పట్ల కళాశాలల యాజమాన్యం అధ్యాపకులు తీవ్ర ఒత్తిడికి లోనవడంతో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందక విద్యకు దూరమవుతున్నటువంటి సందర్భాన్ని ప్రశ్నిస్తూఅసెంబ్లీ ముట్టడి చేయడం కోసం వెళ్ళే కల్వకుర్తి బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కల్వకుర్తి యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుషిపాకుల రామకృష్ణ, బిఆర్ఎస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఐల శేఖర్ గౌడ్, బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు వీరాపాకుల నాగరాజు, కంఠం రవి లను కల్వకుర్తి పోలీసు ముందస్తు అరెస్టు చేశారు.



## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగం నిర్లక్ష్యం

**టీపీటీఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన**




సంగారెడ్డి టౌన్ మార్చి 24 (జనం సాక్షి) ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో విద్యారంగానికి ప్రాము ఖ్యత లేకుండా పోయిందని, విద్యరంగం నిర్లక్ష్యానికి గురవుతుందని పూర్వ అధ్యక్షులు వై అశోక్ కుమార్ అన్నారు. టీపీటీఫ్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్యం నాటి నినాదం అందరికీ విద్య, వైద్యం అందకుండా పోతుంది. ఏ ప్రభుత్వ చరిత్ర చూసిన బడ్జెట్ లో కేటాయింపులు విద్యాభివృద్ధికి దోహదపడటం లేదు. ప్రభుత్వాల మాటలే కానీ చేతల్లో విద్యకు ప్రాధాన్యత కరువయ్యిందని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్ మాట్లాడుతూ 20 శాతం నిధులు కేటాయించాలని విద్యా వేత్తలు, ఉపాధ్యాయ లోకం కోరుకుంటుంది, కనీసం 18 శాతం ఇవ్వాలని విద్యా కమిషన్ సిఫారసు చేసింది. 15 శాతం కేటా యిస్తామని ప్రభుత్వ మేనిఫెస్టోలో ప్రకటించింది. కానీ ప్రభుత్వం కేవలం 8.22 శాతం మాత్రమే కేటాయించి ప్రభుత్వం విద్యా రంగాన్ని విస్మయానికి గురి చేసిందని అన్నారు. జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన 3,24,234 లక్షల కోట్ల బడ్జెట్ లో విద్యా శాఖకు 64 వేల కోట్లు కేటాయిం చాల్సిందిపోయి 26,674 కోట్లు కేటాయించడం ప్రభుత్వ సవతి ప్రేమ కనపడుతుందని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రి ప్రైమరీ తరగతుల నిర్వహణ, ప్రాథమిక నుండి ఇంటర్ వరకు బ్రేక్ ఫాస్ట్, విద్యార్థుల కిట్ లాంటి పథకాలను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశపెట్టడం ఎలా సాధ్యమవుతుందని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు, స్కిల్ యూనివర్సిటీ, పబ్లిక్ స్కూళ్ళ ఏర్పాటు ప్రస్తావంకం. తక్కువ బడ్జెట్ తో గొప్ప గొప్ప పథకాలు అమలు అసాధ్యం. ఫలితంగా పేద పిల్లలు విద్యకు దూరమవుతారు. అందరికీ విద్య అనేది మిథ్యగానే మిగిలిపోతదని అన్నారు. సంజీవయ్య, అశోక్ కుమార్, బాణోత్ రవీందర్, విజయ్ భాస్కర్, భాస్కర్, వెంకటరాజయ్య, మల్లి కార్జున్, మాధురి, వాసవి, వసంత, సంధ్య, హిమబిందు, ఆదిరాజ్, చంద్ర మోహన్, నర్సింలు, కంరోద్దీన్, మేకల శ్రీనివాస్, రాంతీర్థ నర్సింలు, సంతోష్ కుమార్, శివశంకర్, యాదగిరి, రవీందర్, సురేష్, సిద్దేశ్వర్, పుండరీకం, రాజశేఖర్, నీలి లక్ష్మన్, ఆనందం, వాసీమ్, గోవర్ధన్, ఫారూఖ్, సర్వరాజ్, చంద్రమోహన్, రాంచందర్, శ్రీకాంత్, సంగారెడ్డి, సామెల్, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వెల్దండ మార్చి 24 (జనంసాక్షి) : ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య మిషన్" కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్పెషలిస్ట్ వైద్య శిబిరాలను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. కె. రవికుమార్, వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ క్యాంపు ప్రారంభించారు.


ఈ సందర్భంగా శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. జిల్లా ఆసుపత్రి నుంచి వచ్చిన స్త్రీరోగ నిపుణులు, శిశు వైద్యులు, ఎముకల వైద్యులు, కంటి వైద్యులు, దంత వైద్యులు, జనరల్ ఫిజీషియన్లు పాల్గొని వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స, మందులను అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. భీమానాయక్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ వైద్య బృందం డా. సమీరా, డా. ప్రమోద్, డా. సాయి తేజ, డా. లత, , డా. స్ఫూర్తి, డా. ఖదీర్ స్థానిక వైద్యాధికారి డా.సింధు, పర్యవేక్షణ అధికారులు మురళీకృష్ణ , మనోజ్. కవిత , సుమిత, ప్రమోద్, డిస్ట్రిక్ట్ వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్,ఉప సర్పంచ్ ఎర్ర.శ్రీనివాస్ ముదిరాజ్ , మాజీ ఉప సర్పంచ్ క్యాసరపు వెంకటయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## హత్యా..! అనుమానాస్పదమా..?

అక్కడి నుండి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు కిరణ్ అప్పటికే చనిపోయాడని నిర్ధారించారు.పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులు అప్పగించారు.అయితే కిరణ్ మృతి పట్ల గ్రామంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విషప్రయోగం చేసి తన కొడుకును చంపారని మృతుడి కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## మృతుని కుటుంబానికి వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్థికసాయం

నంగునూరు, మార్చ్ 24, (జనం సాక్షి) : నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామానికి చెందిన సంగు ఆంజనేయులు అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో, ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ సంగు పురేందర్ వంగ రాజేశ్వర్ రెడ్డి కి తెలియజేశారు దీనిపై స్పందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి రూ.5,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయాన్ని సర్పంలు గౌడ్, బెదురు మల్లేశం, పెద్ది రాజు, శివరామ్, బాలకిషన్, సిద్ధులింగం, మహేందర్ తదితరులు కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు..



## గ్రామాల అభివృద్ధికై సీఎం సోదరుడికి వినతి పత్రం



వెల్దండ మార్చి 24 (జనంసాక్షి ) : వెల్దండ మండలంలోని పోతేపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్, లింగారెడ్డిపల్లి సర్పంచ్ మహమ్మద్ అన్వర్ పాషాలు గ్రామ అభివృద్ధికై నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. గ్రామాల అభివృద్ధికై ప్రజల తరపున వినతి పత్రం అందజేసినట్టు వారు తెలిపారు. గ్రామంలోని ప్రాథమిక పనుల కొరత తీవ్రంగా ఉందని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత సిమెంటు రహదారుల నిర్మాణం, స్మశాన వాటిక, పాఠశాల భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే ఎంజి తండా నుంచి పోతేపల్లి గ్రామం వరకు మట్టి రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని బీటీ రోడ్డు ను మంజూరు చేయాలని కోరారు. పైన పేర్కొన్న సమస్యలన్నింటికీ నిధులు కేటాయిస్తే.. గ్రామ ప్రజలకు ప్రయాణం సులభం అవడంతో పాటు, అభివృద్ధి మెరుగుపడుతుందని వివరించారు. అనంతరం తిరుపతి రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎగిరిశెట్టి శివ, యువ నాయకులు వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పన్నుల వసూళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలి

– అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్

వనపర్తి బ్యూరో మార్చ్ 24 జనం సాక్షి : మున్సిపాలిటీల పరిధిలో వంద శాతం పన్నుల వసూళ్ళు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఆత్మకూరు మున్సిపాలిటీని సందర్శించి పన్నుల వసూళ్ల తీరును పరిశీలించారు.మున్సిపాలిటీల పరిధిలో 100 శాతం పన్నుల వసూళ్లను సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్, ట్రేడ్ లైసెన్స్ వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి పన్నులు చెల్లించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మార్చి నెల ముగిసేలోపు ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్లు 100% పూర్తి చేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఆత్మకూరు మండలంలోని తిప్పడంపల్లి గ్రామపంచాయతీని సందర్శించిన అదనపు కలెక్టర్ డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లకు సంబంధించి జరుగుతున్న పనులు మరియు నర్సరీని పరిశీలించారు.అలాగే గ్రామంలో డ్రైనేజ్ ,సీసీ రోడ్లు శుభ్రంగా, సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, పంచాయతీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## నాలుగు లైన్ల రహదారిని వెంటనే ఏర్పాటు చేయాలి

బిఆర్ఎస్ మండల యువ నాయకులు పోలే అశోక్



వెల్దండ మార్చి 24 (జనంసాక్షి) : హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని బీఆర్ఎస్ మండల యువ నాయకులు పోలే అశోక్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.హెచ్ 765 రహదారిపై ప్రమాదాలు విపరీతంగా పెరిగిపో యాయని, తుక్కుగూడ నుండి మొదలుకొని కల్వకుర్తి వరకు ఏడాది కాలంలో సుమారు 100 మందికి పైగా మృతి చెందారని, వందల మంది తీవ్ర గాయాల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన వాహనాల రద్దీకి అనుగుణంగా రోడ్డు లేకపోవడం, ఉన్న రోడ్డులో డివైడర్ లేక, ప్రమాద నివారణ చర్యలు పాటించక అధిక మొత్తంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఎన్ హెచ్ఏఐ అధికారులు కూడా పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రోడ్డు విస్తరణ గూర్చి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి.. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి నాలుగు లైన్ల రహదారిని ఏర్పాటు చేయాలని హెచ్చరించారు.

# భూగర్భ జలాల పెంపుపై దృష్టి సారించాలి




వెల్దండ మార్చి 24 (జనంసాక్షి) : మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ భూగర్భ జల దినోత్సవం ఎన్జీఓ ఆర్డీట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భూగర్భ జల శాఖ జిల్లా అధికారి డి.దివ్య జ్యోతి, వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలు భూగర్భ జలాలను రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ ఆర్డీట చిన్నమ్మథామస్,మండల వ్యవసాయ ధికారిణి మంజుల, ఉప సర్పంచ్ ఎర్ర.శ్రీనివాస్ ముదిరాజ్ , ఇరిగేషన్ ఏఇ మాల్యా, మాజీ ఉప సర్పంచ్ క్యాసరపు వెంకటయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ , పంచాయితీ కార్యదర్శి గిరి గౌడ్, బయ్య మల్లయ్య ,వార్డు సభ్యులు పోలాది మల్లీశ్వరి రంగనాథం, రేవల్లి మనస రాజు, ముదికొండ కవిత రమేష్, పసునోజు వాణి పురుషోత్తం, మారేపల్లి మంజుల శ్రీను, పిల్లి దేవేందర్ ముదిరాజ్, శిరుశనగండ్ల శేఖర్, జంగిలి ఆనంద్ ,రవీందర్ రెడ్డి, రషీద్ , కొయ్యల పుల్లయ్య, కృపానందం,బొద్దం కృష్ణ రెడ్డి, రాజు, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపట్టండి

**- మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ 19వ కౌన్సిలర్ మురళి సాగర్**



వనపర్తి బ్యూరో మార్చి 23 జనంసాక్షి వనపర్తి పట్టణంలోని 19వ వార్డులో నెలకొన్న సమస్యలపై, మున్సిపల్ కమిషనర్ కు బిఆర్ఎస్ 19వ వార్డు కౌన్సిలర్ మురళి సాగర్ వినతి పత్రాన్ని అందించారు. వార్డులోని అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టాలని, డ్రైనేజీల నిర్మాణం తక్షణమే చేపట్టి రోడ్లపైకి వస్తున్న మురికిని నిర్మూలించాలన్నారు. వార్డులో మంచినీటి సమస్య ఉందని, నల్లల ద్వారా వచ్చే నీటి సరఫరా కాకుండా నూతన బోర్లు వేయాలని,ఈ సందర్భంగా కోరారు. ఇప్పటికే వీధిదీపాలను అమర్చమని, వార్డులో కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు అవసరమని, వార్డులోని సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు, చొరవ చూపాలని,పలు సమస్యలపై వినతి పత్రం అందించారు.ఆయన వెంట వార్డు నాయకులు నిరంజన్‌లు ఉన్నారు.

# నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : రవికుమార్



నారాయణపేట మార్చి 24(జనం సాక్షి):భూగర్భ జలాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని భూగర్భ జలాల విభాగం అధికారి రవి కుమార్ అన్నారు.మార్చి 22 ప్రపంచ నీటి దినోత్సవం ను పురస్క రించుకుని మంగళవారం నారాయణపేట మండలం కోటకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో విజన్ సంస్థ ఆధ్వర్యంలో నీటి సంర క్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ ఈదిగి వెంకట్రాములు గౌడ్, ఉప సర్పంచ్ చెన్నప్ప యాదవ్, భూగర్భ నీటి వనరుల విభా గ అధికారి రవి కుమార్ , నీటి సంరక్షణ విభాగ అధి కారులు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు సునీత పాల్గొని మాట్లాడుతూనీటి సంరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలనీ, నీటి వినియోగం పై సరైన అవగా హన కల్గి ఉండాలని నీటినీ కాపాడే వివిధ పద్ధతులు గూర్చి,మహిళలు ఎదుర్కొం టున్న వివిధ సమస్యలను గూర్చి వివరించారు. కార్యక్రమం లో విజన్ సంస్థ జిల్లా సమన్వయకర్త సి రవికుమార్, పాఠశాల యాజమాన్యం తో పాటు విద్యార్థులు సదస్సును ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పాఠశాలలో నీరు, లింగ సమానత్వం అనే అంశంపై నిర్వహించిన వివి ధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానంచేశారు. కార్యక్రమం లో పాల్గొన్న వివిధ అధికారు లకు, రైతులకు మెమెంటో లతో సన్మానించారు.

# పారిశుధ్య పనుల పరిశీలన



మహబూబ్‌నగర్, అర్బన్ మార్చి 24,(జనం సాక్షి)
మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మధుసూదన్ నాయక్ మంగళవారం పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. రామయ్య బౌలి, గణేష్ నగర్, ఎర్రగుంట మరియు రాయచూరు రోడ్డు పరిసర ప్రాంతాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న పారిశుధ్య పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నీటి నిల్వ నివారణ: రోడ్లపై మరియు ఖాళీ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలని తెలిపారు.
పారిశుధ్య నిర్వహణ: పట్టణంలో శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.
క్షేత్రస్థాయి పర్యవేక్షణ: మురికి కాలువల పూడికతీత పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, పారిశుధ్య విభాగం అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

– డాక్టర్ జి. నాగేశ్వరి

తెలకపల్లి మార్చి 24, (జనం సాక్షి): మండల పరిధిలోని బొప్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా మెగా వైద్య శిబిరం



నిర్వహిస్తున్నామని డాక్టర్. జి.నాగేశ్వరి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మెగా శిభిరం బుధ వారం ఉదయం 9 గంటల నుంచి ప్రార ంభం అవుతుందని ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్ర ఆస్పత్రి నుంచి అనుభవాగ్నులైన స్పెషలిస్ట్ డాక్టర్లు హాజరు అవుతున్నారని ముఖ్యంగా పిల్లల వైద్య నిపుణులు (పెడియాట్రిషన్స్), ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు,దంత వైద్య నిపుణులు, స్త్రీ రోగ నిపుణులు (గైనకాల జిస్టు)లు, కంటి వైద్య నిపుణులు వస్తున్నారు. వాటితోపాటు జనరల్ ఫిజీషియన్ సేవలు కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు.

# పెండింగ్ బెనిఫిట్స్ విడుదల చేయాలి : టీపిటిఎఫ్




మెదక్, మార్చి 24 (జనం సాక్షి) : విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని పదే పదే చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఈ బడ్జెట్లో 8.2 శాతం మాత్రమే కేటాయించి ఈ రాష్ట్ర ప్రజలను మళ్లీ ఒకసారి నిరాశ పరిచిందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొంగోటి యాదగిరి, పి. వెంకట్రామి రెడ్డి లు ఆరోపించారు. మంగళవారం ప్రభుత్వ నిరంకుశ వైఖరి ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనల్లో భాగంగా మంగళవారం కలెక్టరెట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని,పిఆర్సిని వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.రెగ్యులర్ డీఈఓ పోస్టులను మంజూరు చేయాలన్నారు. ఏంఈఓ, డైట్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పూర్వప్రాథమిక పాఠశాలలో అర్హులైన ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు.పెండింగ్లో ఉన్న డి. ఏ లను విడుదల చేయాలని,రిటైర్డు ఉద్యోగ,ఉపాధ్యాయుల బకాయిలను ఏక కాలంలో చెల్లించాలన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రంను కలెక్టరేట్ కార్యాలయ ఏఓ యూనిస్‌కు అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమం లో రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి,రాష్ట్ర పూర్వ కార్యదర్శి రామ్ కిషన్,మాజీ మండల విద్యాధికారి నీల కంఠం జిల్లాఉపాధ్యక్షులు గోపాల్,యాదగిరి బొమ్మర్తి,మొయిజోద్దీన్,శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగితే చర్యలు: సీఐ

కల్వకుర్తిరూరల్,మార్చ్ 24,జనంసాక్షి:-నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు రోడ్డుపై తిరిగితే కఠిన చర్యలు తప్పవని సిఐ నాగార్జున,ఎస్ఐ మాధవరెడ్డిలు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ భదవత్ సంతోష్ ఆదేశాల ప్రకారం మంగళవారం ఇసుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్లను పంజుగుల రోడ్డులోఆపి తనిఖీ చేశారు.ప్రతి ఒక్కరు వాహనాలకు సక్రమంగా నెంబర్ ప్లేట్లు ఉండే విధంగా, చూసుకోవాలి వాహనాలు రిజిస్ట్రేషన్ లేకుండా రోడ్లపై వాహనాలు నడపరాదన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు వాహనానికి సంబంధించిన పత్రాలు తమ దగ్గర ఉంచుకోవాలని,అధిక లోడుతో,అతివేగంగా వాహనాలు నడపరాదని ఈ సందర్భంగా సీఐ నాగార్జున,ఎస్ఐ మాధవరెడ్డిలు హెచ్చరించారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



మల్దకల్ మార్చి 24 (జనంసాక్షి)
మండలం పరిధిలోని మంగంపేట గ్రామంలో మంగళవారం ఉచిత గాలికూంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. పాల్వాయిపశు వైద్య అధికారిని డాఉష మాట్లాడుతూ గాలికుంటూ వ్యాధి వచ్చిన పశువుల నోటిలో,గిట్టల మధ్యలో పుండ్లు కావటం చోంగ కారటం, పశువు మేత తినకపోవటం,జ్వరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అపుడప్పుడు మరణాలు కూడా సంభవిచటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 31 గో జాతి పశువులకు,16 గేదెలకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. వేయించాలని.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్,పశు వైద్య సిబ్బంది మధు పాల్గొన్నారు.

## మెదక్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మెదక్, మార్చి 24 (జనం సాక్షి):
మెదక్ లో సమావేశ మందిరము నందు టాస్కా జిల్లా అధ్యక్షులు శివ కృష్ణమూర్తి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని హేమ భార్గవి స్థానిక మండల పరిషత్ అధికారిని లక్ష్మీ విచ్చేసినారు. వీరితోపాటు టాస్కా రాష్ట్ర కార్యదర్శి టి. రాజేశ్వర్ మరియు టాస్కా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపర్తి వెంకటేశము వేదికను అలంకరించినారు. ముఖ్య అతిథి హేమ భార్గవి మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ ప్రాముఖ్యతను న్యూక్లియర్ ఫ్యామిలీ గురించి మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విశిష్టతలను తెలిపినారు. మహిళా సాధికారత గురించి మాట్లాడుతూ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో మహిళా శక్తిని బలోపేతం చేయాలని చెప్పారు. ప్రధాన నిర్ణయాల్లో మహిళాలను భాగస్వాములు చేయాలని అన్నారు. ఈ సమావేశానికి మహిళలు సీనియర్ సిటిజన్స్ ప్రణామ్ డే కేర్ సిబ్బంది అంజలి సతీష్, శ్రీధర్ కుమార్ పాల్గొన్నారు.



# ఎస్సి, ఎస్‌టి అట్రాసిటీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి

జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 23 (జనం సాక్షి ); జిల్లాలోని ఎస్. సి., ఎస్. టి. అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎస్.పి.డి జానకి తో కలిసి జిల్లా అధికారులు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అధికారులతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించి ఎస్.సి.,ఎస్. టి కేసుల పురోగతి,సంక్షేమ చర్యల పై సమీక్షించారు.సమావేశం లో తొలుత గత సమావేశం లో చర్చించిన విషయాలపై తీసుకున్న చర్యా నివేదిక పై చర్చించారు. సమావేశంలో 2019 నుండి 2026 వరకు ఎస్.సి.,ఎస్టీ అట్రాసిటీ నమోదైన కేసులు ,బాధితులకు పరిహారం చెల్లింపు,పెండింగ్ కేసుల పై చర్చించారు.జిల్లాలో 2019 నుండి 2026 వరకు 380 కేసుల్లో 224 కేసుల్లో 38 కోట్ల 33 లక్షల 7 వేల 500 రూ లు బాధితులకు పరిహారం అందించినట్లు తెలిపారు.156 కేసులు పెండింగ్ లో ఉన్నట్లు అధికారులు వివరించారు. బడ్జెట్ కు ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు.ఎస్.సి.,ఎస్. టి అట్రాసిటీ కేసులు,సమస్యల పరిష్కారం కు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సభ్యులు లక్ష్మణ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో లక్ష్మీ నగర్ సర్వే నంబర్ 247,250 ఎస్. సి కార్పొరేషన్ కు కేటాయించిన 5 ఎకరాల 3 గుంటల భూమి లో ఆక్రమణలు చేస్తూ భవనాలు నిర్మిస్తున్నారని ,వాటిని తొలగించాలని కోరారు.గత సమావేశం లో సభ్యులు ప్రస్తావించిన మేరకు కలెక్టర్,ఆర్.డి.ఓ లు సందర్శించినట్లు,తర్వాత సర్వే చేసి ఖాళీ స్థలం లో హద్దులు నిర్ణయించినట్లు ఆర్.డి.ఓ అధికారులు కలెక్టర్ కు తెలిపారుజిల్లా కలెక్టర్ స్పందిస్తూ కోర్ట్ కేసులు ఉంటే కేసు పురోగతి,స్థలం పరిశీలించి రిపోర్ట్ చేయాలని ఆర్.డి.ఓ ను ఆదేశించారు .గ్రామాల్లో చెరువుల్లో మత్స్య సొసైటీ లు ఏర్పాటు చేసేప్పుడు 5 శాతం ఎస్.సి.,ఎస్.టి.లకు సభ్యత్వం కల్పించాలని,మత్స్య అధికారులు కల్పించటం లేదని అన్నారు.జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మత్స్య శాఖ అధికారి పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు.సభ్యులు చంద్ర శేఖర్ మాట్లాడుతూ పాఠశాల ల్లో ఎస్.సి.,ఎస్.టి విద్యార్థులకు చెప్పులు లేవని సమావేశం లో తెలిపారు.షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని సునీత మాట్లాడుతూ ఎస్.సి.,ఎస్.టి విద్యార్థులకు షూస్,చెప్పులు పంపిణీ చేసినట్లు తెలిపారు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సభ్యులు ప్రస్తావించిన పాఠశాలల్లో షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని తనిఖీ చేసి విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా షూస్, చెప్పులు పంపిణీ పరిశీలించాలని ఆదేశించారు ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా ఎస్.సి.,ఎస్.టి.అట్రాసిటీ కేసుల లో సత్వరం స్పందించి చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.సమావేశంలో రెవెన్యూ



అదనపు కలెక్టర్‌హరిప్రియ,అదనపు ఎస్.పి.రత్నం,డి. ఎస్.పి.వెంకటేశ్వర్లు,ఆర్.డి. ఓ నవీన్,షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిణి డి.సునీత,పరిశ్రమల శాఖ జి. ఎం.యాదయ్య,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఛత్రునాయక్,.బి.సి. అభివృద్ధి అధికారిని ఇందిర,ఎల్.డి.ఎం.చంద్ర శేఖర్, విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు కె.లక్ష్మణ్,రవీంద్ర బాబు,చంద్ర శేఖర్,బాలయ్య, వివిధ శాఖల తదితరులు పాల్గొన్నారు



## విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారుల హామీ

జడ్చర్ల, మార్చి 24 (జనంసాక్షి): మున్సిపాలిటీ 9వ వార్డు పరిధిలోని శంకరయ్య పల్లి తండాలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు హామీ ఇచ్చారు. మంగళవారం ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు తండాలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విరిగిపోయిన స్తంభాలను తొలగించి, వేలాడుతున్న లూస్ లైన్లను సరిచేయడంతో పాటు, విద్యుత్ సరఫరా మెరుగుపరచడానికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. దీనిపై స్పందించిన డి.ఇ.ఇ చంద్రమౌళి, త్వరలోనే వీధి దీపాల ఏర్పాటుతో పాటు పెండింగ్‌లో ఉన్న విద్యుత్ పనులన్నీ పూర్తి చేస్తామని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. కౌన్సిలర్ చైతన్య చౌహాన్, ఎస్టీ సెల్ సెక్రెటరీ గోపాల్ నాయక్, విద్యుత్ శాఖ అధికారులు ఏ.డి.ఇ చంద్రశేఖర్, ఏ.ఇ వెంకటయ్య, సబ్ ఇంజనీర్ అరుణ్, కాంట్రాక్టర్ రామచందర్ నాయక్, లైన్మెన్ రాధాకృష్ణ, జే.ఎల్.ఎం బాలస్వామి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వీ నాయకుడి ముందస్తు అరెస్టు

కొమురవెల్లి మార్చి 24 (జనం సాక్షి)

బిఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఛలో అసెంబ్లీ ముట్టడికి వెళ్ళకుండా ముందస్తుగా బిఆర్ఎస్వీ సీనియర్ నాయ కుడు ఏర్పుల మహేష్ ను అరెస్టు చేయడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీ రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండరు వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు అరె స్టులతో విద్యార్థి ఉద్యమాలను అణిచి వేయాలని చూస్తుందని విమర్శించారు.



## ఇంటి పన్ను చెల్లించాలి : మున్సిపల్ చైర్మన్

నాగర్ కర్నూల్, మార్చి 24 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రతి ఒక్కరూ ఇంటిపన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘ కార్యాలయంలో సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మార్చి 31 తో ఆర్థిక సంవత్సరం ముగుస్తుండడంతో ఇంటి పన్ను చెల్లించని వారు చెల్లించాలన్నారు. మార్చి 31 లోగా ఇంటి పన్ను బకాయిలు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మునిసిప ల్ వైస్ చైర్మన్ బాదం రమేష్, కమిషనర్ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.



## మహబూబ్‌నగర్‌లో మున్సిపల్ కమిషనర్, మేయర్ పర్యటన

మహబూబ్‌నగర్, రూరల్ మార్చి 24(జనం సాక్షి ): మహబూబ్‌నగర్ పట్టణ ప్రజల సమస్యల పరిష్కారం పట్టణాభివృద్ధి లక్ష్యంగా మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థ కమిషనర్ మేయర్ శ్రీమతి గుమ్మాల మమత మంగళవారం పట్టణంలోని పలు డివిజన్లలో విస్తృతంగా పర్యటించారు. డివిజన్ పర్యటన మరియు ప్రజా సమస్యల పరిశీలన: మేయర్ డివిజన్ పరిధిలోని అప్పనపల్లి డివిజన్ నెంబర్ 3 లో కమిషనర్ మేయర్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి శానిటేషన్ (పారిశుధ్యం), తాగునీటి సరఫరా, స్ట్రీట్ లైట్స్ మరియు ఇతర మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. పారిశుధ్యం, నీటి సరఫరా మరియు స్ట్రీట్ లైట్ల విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత సిబ్బందిని కమిషనర్ కఠినంగా ఆదేశించారు. ప్రతి ఇంటికి చెత్త సేకరణ వాహనం వచ్చేలా చూడాలని, ప్రజలందరూ చెత్తను వాహనాలకే ఇచ్చేలా వారిని ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు.ఆస్తి పన్ను వసూళ్లపై



తనిఖీ:నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీనివాస్ కాలనీ, శాశబ్ గుట్ట, బండమీద పల్లి మర్లు ప్రాంతాలలో ఆస్తి పన్ను వసూలు చేస్తున్న బృందాలతో కలిసి ఇన్స్పెక్షన్ నిర్వహించారు. పన్ను చెల్లించని కొన్ని దుకాణాలను అధికారులు సీజ్ చేశారు. పట్టణాభివృద్ధికి సహకరిస్తూ, ఆస్తి పన్నును గడువులోగా చెల్లించాలని కమిషనర్ ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ గారితో పాటు డిప్యూటీ ఈఈ హేమలత, ఏసీపీ కరుణాకర్, ఏఎంసీ రాజన్న, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చేర్యాల రెవెన్యూ డివిజన్ ఉద్యమంలో ప్రజలు కలిసి రావాలి

### చేర్యాల జేఏసీ అధికార ప్రతినిధి అందె అశోక్



చేర్యాల (జనంసాక్షి) మార్చి 24 : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమంలో ప్రజలు కలిసి రావాలని చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ అధికార ప్రతినిధి అందె అశోక్ కోరారు. మంగళవారం రెవెన్యూ డివిజన్ జేఏసీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం పదేండ్లుగా జేఏసీ అనేక ఉద్యమాలు నిర్వహిస్తుందని ప్రజల పోరాటాలను పట్టించుకోని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ అంశాన్ని నీరుగార్చి ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేసిందన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు నెలల్లో చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తామని నాటి టీపీసీసీ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి ఈ ప్రాంత అధికార పార్టీ నాయకులు బలంగా తీసుకెళ్లాలని, ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకే రాజకీయ పార్టీల నాయకులు పనిచేయాలన్నారు. జెండాలు పక్కన పెట్టి రెవెన్యూ డివిజన్ ఉద్యమానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ నాయకత్వంలో త్వరలో గ్రామ, మండల కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. జేఏసీ నాయకులు ఈరి భూమయ్య, నంగి కనకయ్య, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, వెన్నెల, రాజు, మల్లేశం ఉన్నారు.

## విద్యార్థుల ఫలితాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయండి : ఎంఇఒ



తెలకపల్లి, మార్చి24, (జనం సాక్షి): విద్యార్థుల ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ఐపి ఫలితాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డిఅన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆలేరు గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ మరియు ప్రాథమిక పాఠశాలలను వారు ఆకస్మికంగా తనిఖీ చేసి ఎఫ్ ఎల్ ఎన్,ఎల్ఐపిఅమలును పరిశీలించారు. మధ్యాహ్న భోజనా నికి సంబంధించి మార్చి 15 వరకు పూర్తి బిల్లును చెల్లించడం జరిగిందని మధ్యాహ్న భోజనాన్ని ఖచ్చితంగా మెనూ ప్రకారం నిర్వహించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు.

## ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

రాయకోడు, మార్చి 24, (జనం సాక్షి) మండల కేంద్రమైన రాయికోడు లోని శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రాయికోడ్ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం యేసయ్య కుటుంబ సభ్యులు ఒక లక్ష, యాభై ఒక్క వేయి విరాళాన్ని అందజేశారు. మంగళవారం జహీరాబాద్ లో యేసయ్య నివాసంలో విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు ఎం శివకుమార్, నాయకులు రాజు గౌడ్, దత్తు గౌడ్, రాములు గౌడ్ తో పాటు పలువురు గ్రామస్తులు ఉన్నారు.



# జనగణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

– జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 24 (జనం సాక్షి): జనగణన–2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. మంగళవారం వారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా జనగణన అధికారులు ఉపగణాంక అధికారులతో అదనపు జనగణన అధికారి లతో కలిసి మండల ప్రణాళిక గణాంక అధికారులు, సాంకేతిక సహాయకులకు జనగణన ప్రక్రియ, యాప్ నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ..ప్రభుత్వం అమలు చేయబోయే ప్రణాళికలలో భాగంగా సమర్థవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కల ప్రాతిపదిక ఉపయోగపడుతుందని తెలిపారు. జనగణన విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యాప్ ద్వారా జనగణన చేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అవసరమని, ఈ తరుణంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, ఏప్రిల్ మొదటి వారం నుండి సన్నాహక పనులు జరుగుతాయని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. మండల ప్రణాళిక గణాంక అధికారులు చార్జ్ క్లర్క్ / అసిస్టెంట్ ఛార్జ్ క్లర్క్ లుగా, కంప్యూటర్ ఆపరేటర్లు సాంకేతిక సహాయకులుగా తమకు నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. శిక్షకులు నేర్పించే అంశాలను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, శిక్షణలో పొందిన అవగాహనతో క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిమయంగా విద్యుత్ వ్యవస్థ : బీఆర్ఎస్



శివ్వంపేట మార్చి 24 జనంసాక్షి : మండలంలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా అవినీతిమయంగా మారిపోయిందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ ఆరోపించారు. మండల పరిధిలోని గూడూరు గ్రామంలో మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కొంతకాలంగా విద్యుత్ వ్యవస్థను ప్రైవేట్ కాంట్రాక్టర్లు, విద్యుత్ సిబ్బంది కలిసిపోయి ఆ వ్యవస్థను సర్వ నాశనం చేశారని ఆయన ధ్వజమెత్తారు. గూడూరు గ్రామానికి చెందిన నీరుడి మంజులకు ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆమె నిర్మించుకుంటున్న ఇంటి పై ఉన్న విద్యుత్ తీగలు ఉన్నాయి. వాటిని తొలగించడానికి విద్యుత్ కాంట్రాక్టర్, లైన్ మెన్ రూ.30 వేలు డిమాండ్ చేశారని, విషయం గ్రామ పెద్దలకు తెలియడంతో సదరు సిబ్బందిని నిలదీయగా, డబ్బులు రాలేదనే అక్కస్సుతో ఆరు నెలలు తొలగించకుండా టైం పాస్ చేశారని దీనిపై నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆదేశాలతో ఇటీవలే తీగలను తొలగించారని రమణ గౌడ్ తెలిపారు. పొలాలలో రైతులకు ఒక స్తంభం ఏర్పాటు చేయాలన్న , వేరొక చోటకు తరలించాలన్న ఎక్కడ లేని కొర్రిలు సృష్టించి, ఎస్టిమేషన్ వేయాలి.. డిడీలు కట్టాలి, తీరొక్క కారణాలు చెప్పి కరెంటు లబ్ధిదారులను, అలాగే రైతులను విద్యుత్ సిబ్బంది నానా యాగి చేస్తూ, డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఏదే ఏమైనా శివంపేట మండలంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది, విద్యుత్ ప్రైవేట్ కాంట్రాక్టర్ల తీరు పై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. పరస్పర సహకారంతో పెద్ద ఎత్తున డబ్బులు దండుకొని మింగుడమనే ధోరణిలో అధికారులు వ్యవహరిస్తున్నారని, సాధారణ లైన్మెన్ తో మొదలుకొని, ఇంజనీరు, లైన్ ఇన్స్పెక్టర్, ఏఈ, డీఈ, ఏడీ లతో పాటుగా ప్రైవేట్ కాంట్రాక్టర్లు ఇలా ఎవరికి వారే అడ్డగోలుగా ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని బహిరంగానే విమర్శలు వస్తున్నాయి. అధికారుల అవినీతిమయంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని పలువురు చెబుతున్నారు.

# క్షయ రహిత మెదక్ జిల్లాగా తీర్చిదిద్దాలి

**- మెదక్ శాసనసభ్యులు రోహిత్ రావు**

**- వ్యాధి నిర్మూలనకు విస్తృత చర్యలు : జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 24 (జనం సాక్షి ): క్షయవ్యాధి (టీబీ ) నివారణ పైన అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.మంగళవారం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ .2.0 అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మెదక్ శాసనసభ్యులు మైనాంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ శాసన శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ....క్షయవ్యాధి (టీబీ ) నియంత్రణలో ముందస్తు గుర్తింపు, స్క్రీనింగ్, ప్రజల్లో అవగాహన పెంపు పై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు .మొదటగా అధిక జనాభా గల ప్రాంతం లో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు . ఈ లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి నాట్ , మైక్రోస్కోపీ, ఎక్స్-రే ద్వారా నిర్ధారణకు పంపాలని అధికారులకు సూచించారు.డయాబెటిస్, పోషకాహార లోపం, వృద్ధులు ఇతర సహవ్యాధులు ఉన్నవారిని ప్రాధాన్యంగా స్క్రీనింగ్ చేయాలని, అన్ని కేసులను నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,అన్ని శాఖల మధ్య సమన్వయం పెంచి ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని...గుర్తించిన టీబీ రోగులకు తక్షణ చికిత్స అందించాలన్నారు. జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ మాట్లాడుతూ జిల్లాలో అధిక ప్రమాదం ఉన్న 99 గ్రామాలు గుర్తించడం జరిగిందని, జిల్లావ్యాప్తంగా 389 కేసులు గుర్తించామని తెలిపారు. ఆ గ్రామాల్లో సమగ్ర స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ప్రజలందరికీ ఎక్స్-రే, స్పుటమ్ పరీక్షలు, హిమోగ్లోబిన్ పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. డి సి హెచ్ శివ దయాల్ మాట్లాడుతూ..ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ టీబీ ముక్త భారత్ అభియాన్ 2.0 లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. క్షయ వ్యాధి గుర్తించిన గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది మొదటి ప్రాధాన్యతగా ఇంటింటిని సందర్శించి ఇంట్లో ఉన్న 14 సంవత్సరాల పైబడిన వ్యక్తులకు పలు పరీక్షలు చేసి వ్యాధి లక్షణాలు కలిగిన వ్యక్తులకు తక్షణమే చికిత్స అందించడం జరుగుతుందన్నారు. అంతకుముందు క్షయ వ్యాధి నివారణకై కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం క్షయ వ్యాధి నివారణ కోసం పాటుపడాలని ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ హరిత నర్సింగరావు, సూపరింటెండెంట్ సరిత దేవి, శైలజ, హరి ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, ప్రోగ్రాం అధికారులు, ఐఎంఏ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారాముల కల్యాణానికి ఎమ్మెల్యే సునీత రెడ్డికి ఆహ్వానం

చిలప్ చెడ్,24మార్చి జనంసాక్షి :– మండల పరిధిలోని రాందాస్ గూడ గ్రామంలో జరిగే శ్రీ రామనవమి ఉత్సవాలకు హాజరుకావాలని స్థానిక నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి ఆహ్వాన పత్రికలు అందజేసిన సీతారాముల కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేస్తామని తెలియజేశారు అనంతరం గ్రామానికి చెందిన అంతారం కృష్ణమ్మకు రూ.42000 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌరి శ్రీధర్ రెడ్డి గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట తై బజార్ వేలం



పెద్ద శంకరంపేట మార్చి 24 (జనం సాక్షి) తై బజార్ వేలం ద్వారా పెద్ద శంకరంపేట మేజర్ గ్రామపంచాయతీకి తొమ్మిది లక్షల పదివేల రూపాయలు సమ కోరినట్లు పెద్ద శంకరంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి తెలిపారు. మంగళవారం పెద్ద శంకరంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో 2026-2027 సంవత్సరానికి గాను తై బజార్ కు వేలంపాట నిర్వహించగా పెద్ద శంకరంపేట చెందిన బర్రె భూముల సంతోష్ 9 లక్షల పదివేల రూపాయలు వేలం పాట పాడి దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట రాములు, ఉప సర్పంచ్ రాజు గౌడ్, వార్డ్ మెంబర్లు , సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడే బాధ్యత మనందరిపై ఉంటుంది

**- గ్రామ సర్పంచ్ కన్నబోయిన సుజాత**

కొల్చారం, మార్చి 24, (జనం సాక్షి): కొల్చారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో సంపద వనాల్లో మరియు పల్లె ప్రకృతి వనంలో ఎండిపోతున్న చెట్లకు నీళ్లు పోయిస్తున్నమని గ్రామసర్పంచ్ కన్నెబోయిన సుజాత తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ సంపద వనాల్లో రకరకాల పండ్ల చెట్లు నీడని ఇచ్చే చెట్లు వేపుగా పెరగాలని ఉద్దేశంతో రోజు నీళ్లు సప్లై చేస్తున్నామని అన్నారు. మరియు ఎండలు తీవ్రంగా ఉండడంతో చెట్లు ఎండిపోతాయని చెట్లకు నీరు అందిస్తున్నామని తెలిపారు. ప్రకృతిని కాపాడే బాధ్యత మనందరిపై ఉంటుందని రాబోయే తరాలకు మంచి వాతావరణాన్ని అందించే బాధ్యత మనపై ఉంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సంధ్య ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి వాటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణానికి హాజరుకండి

– ఎమ్మెల్యే జిఎంఆర్‌ను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు

పటాన్చెరు మార్చి 24(జనంసాక్షి)



శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఈ నెల 25 నుండి 29 వరకు నిర్వహించనున్న శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని కోరుతూ మంగళవారం సాయంత్రం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని కలిసి, ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా గణపతి పూజ, కళ్యాణం, అన్నప్రసాద వితరణ, స్వామి వార్ల ఊరేగింపు కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయికాడి విజయ్ కుమార్, ప్రధాన అర్చకులు నరసింహచార్యులు, పూజారులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మకు బండ్ల ఊరేగింపు..



చిలప్ చేడ్,24మార్చి జనంసాక్షి :– ఉగాది పండుగను పురస్కరించుకొని ఉగాది తర్వాత ఐదు రోజులకు వచ్చే చైత్రమాసం వసంత రుతువు సందర్భంగా మండల పరిధిలోని జగ్గంపేట గ్రామంలో సోమవారం నాడు నల్ల పోచమ్మ అమ్మవారికి భక్తులు బోనాలను ఊరేగించారు. అనంతరం అమ్మవారి ఆశీర్వాదాలతో భక్తులు అగ్నిగుండాలను తొక్కుతూ అమ్మవారి భక్తులు అమ్మవారి చుట్టు ప్రదక్షణలు చేశారు. మంగళవారం రోజున నల్ల పోచమ్మ అమ్మవారికి ఎడ్లబండను ఊరేగించారు చైత్రమాసం సందర్భంగా అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## చలివేంద్రం అంబలి కేంద్రం ప్రారంభం

చిన్నంబావి మార్చి 24 జనం సాక్షి

చిన్నంబావి మండల కేంద్రంలో కేఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ కొత్త కళ్యాణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా చలివేంద్రం అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. మండల కేంద్రానికి ఎంపీడీవో ఎమ్మార్వో పోలీస్ స్టేషన్ వివిధ పనుల పైన మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు ఆడపడుచులకు దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాన్ని అంబలి కేంద్రాని ఏర్పాటు చేశారు. అలాగే పేదలకు కష్టం వస్తె ఆదుకోవడానికి ముందుండే నాయకుడు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లల చదువుకోసం తన కేఎంఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంతో మంది పిల్లలకు సహాయం చేస్తున్న సేవకుడు ఆపద అని ఎవరైనా వస్తె ఆదుకునే నాయకుడు ప్రజాసేవే పరమావదిగా రాజకీయాలలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా చలివేంద్రం అంబలి కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, సర్పంచులు ఉడుతల భాస్కర్ యాదవ్, ఓడే ఆంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరామ్ రెడ్డి, సుధాకర్ నాయుడు, వెంకటేశ్వర్ రావు, కిరణ్ కుమార్ గౌడ్, జానీ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# చాకరిమెట్ల హుండీ రూ. 7, 66, 770 లక్షలు

శివ్వంపేట మార్చి 24 జనంసాక్షి : శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులోని స్వయంభూ క్షేత్రం శ్రీ సహకార ఆంజనేయస్వామి వారి దేవస్థానం హుండీనీ మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, భక్తుల సమక్షంలో లెక్కించారు. అయితే 6 నెలల హుండీని సాధారణ భక్తులు అలాగే శివ కేశవ సేవా సమితి సభ్యుల బృందం లెక్కించగా రూ. 7 లక్షల 66 వేల 770 రూపాయల ఆదాయం వచ్చిందని దేవాదాయ శాఖ ఈవో తెలిపారు. దేవస్థానం కు వచ్చిన ఆదాయాన్ని దేవస్థానం అభివృద్ధి కోసం వినియోగించడం జరుగుతుందని, ముందుగా ఈ సొమ్మును దేవుడి పేరిట ఉన్న బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామన్నారు. ఈ



కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ భాస్కర రాయుని ఆంజనేయ శర్మ, ఈఓ సారా శ్రీనివాస్, సర్పంచ్ సింగాయపల్లి నారాయణ రావు, అర్చకులు శాస్త్రుల దేవదత్తు శర్మ, దేవిశర్మ, చరణ్ శర్మ, నాయకులు నర్సింగ రావు, నరేందర్, చంద్రయ్య, పాపయ్య, సిబ్బంది రామకృష్ణ, ప్రకాష్ చారి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 'అర్హత ఉన్నా అందని గృహ జ్యోతి'

న్యాల్ కల్, మార్చ్ 24, (జనం సాక్షి) : ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా గృహ జ్యోతి పథకం లబ్ధి పొందేందుకు దరఖాస్తు చేసుకొని ఏడాదికి పైగా గడుస్తున్న.. అర్హత ఉన్నప్పటికిని గృహ జ్యోతి పథకంలో ఉచితంగా విద్యుత్తు అందడం లేదని పలువురు గృహజ్యోతి బాధితులు విద్యుత్ అధికారులకు మొర పెట్టుకున్నారు. మంగళవారం న్యాల్ కల్ లో మండల విద్యుత్ అధికారి బాలకృష్ణ ఆధ్వర్యంలో "ప్రజా బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు గ్రామంలోని పలు కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను నేరుగా పరిశీలించారు. గ్రామంలోని పలు కాలనీలో లో ఓల్టేజి సమస్యను గుర్తించడం జరిగిందని, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఆవరణ చుట్టు పారిశుద్ధ్యన్ని మెరుగుపరచాలని స్థానిక విద్యుత్ అధికారులు గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ అధికారులతో చర్చించి పారిశుద్ధ్యంను మెరుగుపరచాలని ఏఈ సూచించారు. విద్యుత్ అధికారులు దృష్టి సాధించి అర్హులైన లబ్ధిదారులకు గృహ జ్యోతి పథకం అందేలా దృష్టి సారించాలని పలువురు గురు జ్యోతి బాధితులు విన్నవించారు. కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ చారి, బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ కుమార్, విద్యుత్ సిబ్బంది దస్తగిరి, రఘు, ప్రభు, భాస్కర్, అశోక్, నర్సింలు, నిర్మల్, తదితరులు పాల్గొన్నారు.



## డప్పూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

### ఈ నెల 25న 18 గురికి ఉచిత ఆపరేషన్లు

న్యాల్ కల్, మార్చ్ 24, (జనం సాక్షి) : బీదర్ లోని శాలిని కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మండలంలోని డప్పూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత శిబిరాన్ని స్థానిక సర్పంచ్ జగదాంబ ప్రారంభించారు. గ్రామానికి చెందిన దాదాపు100కు పైగా పలువురు వైద్యులు డాక్టర్ సైబిల్ సైలని, రేఖ, మౌనిక, తదితరులు కంటి వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. చికిత్సలు చేసుకున్న 18 గురుని ఈ నెల 25న బీదర్ లోని శాలిని ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, నిర్వాహకులు రాజ్ కుమార్, గ్రామస్తులు మహమ్మద్ ఖాజా, రాజు రామ్ రెడ్డి, సలీం, పండరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్



మెదక్, మార్చి 24 (జనం సాక్షి): వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి నివారణకు మెదక్ జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో సమావేశ హాల్లో మిషన్ భగీరథ, ఇంట్రా గ్రిడ్, గ్రిడ్ ,ఇరిగేషన్, ఫారెస్ట్, ఆర్డబ్ల్యూఎస్ గ్రామపంచాయతీ, గ్రౌండ్ వాటర్, మున్సిపల్ కమిషనర్స్, వివిధ శాఖల అధికారులతో వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లాలో గ్రామాలలో ప్రజలకు త్రాగునీటి సమస్యను తలెత్తకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవిలో జిల్లాలోని 917హ్యాబిటేషన్లలో నివసిస్తున్న 1,76,170 కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. . జిల్లాలో ఉన్న 1485 తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని తెలిపారు. తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, క్షేత్రస్థాయిలో ప్రతి రోజూ పకడ్బందీగా పర్యవేక్షణ జరగాలని సూచించారు. మౌలిక సదుపాయాలు: బోర్ వెల్స్ మరమ్మతులు, ట్యాంకుల క్లీనింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తిన వెంటనే యుద్ధప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట చేతిపంపులు, బోరు మోటార్లు, పైపైన్ మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. అవసరమైతే గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా నిర్ణీత పరిమాణంలో నీరు సరఫరా అవుతోందో లేదో మండల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిర్ధారించుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ ఈ వేసవిలో ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సమస్య తలెత్తకుండా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల గ్రామాలను సందర్శించి వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్ కమిషనర్ సమిష్టిగా పని చేయాలన్నారు.జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్య ప్రాణులకు దప్పిక తీర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఎఫ్.ఓ జోజి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, మిషన్ భగీరథ ఇంట్రా గ్రిడ్ ఈ..ఈ సంపత్ కుమార్, గ్రిడ్ నాగభూషణం, సంబంధిత మున్సిపల్ కమిషనర్స్, గ్రౌండ్ వాటర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




సంగారెడ్డి, మార్చి 24 (జనం సాక్షి) పెండింగ్‌లో ఉన్న రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకు అధికారులకు కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. మంగళవారం ఉమ్మడి మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో బ్యాంకుల లావాదేవీలు , ఆర్థిక పరిస్థితిపై జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయములో పర్సన్ ఇన్‌చార్జ్ ఛైర్పర్సన్ ,జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... బ్యాంకు ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేయడానికి సమన్వయంతో పనిచేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే, రైతులకు ,ఖాతా దారులకు సులభమైన, నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ఖర్చుల వివరాలను సమీక్షించి, ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 75,24,60,000 ఆర్థిక బడ్జెట్ అంచనాను సిద్ధం చేసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్‌ను పాలకవర్గం ఆమోదించింది. బ్యాంకు ప్రస్తుత ఆర్థిక స్థితిగతులు, ఆదాయం-ఖర్చుల సమతుల్యత, డిపాజిట్ల వృద్ధి, రుణాల మంజూరు, లోన్ రికవరీలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా పిఎసిఎస్ సంఘాల ద్వారా రుణాల వసూళ్లు, దీర్ఘకాలిక , లాంగ్ స్టాండింగ్ రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు .అలాగే 28-02-2026 నాటికి పరిపాలన నివేదిక , ఆర్థిక పట్టికలను సమీక్షించి, మహాజన సభకు సమర్పించారు .సభ అజెండాలో గత సమావేశాల , తీర్మానాల ధృవీకరణ, వాటిపై తీసుకున్న చర్యల సమీక్ష, తాజా పరిపాలన నివేదిక ఆమోదం వంటి అంశాలను చేర్చారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ జనరల్ మేనేజర్ కృష్ణ చైతన్య, టీజీ సి ఏ బి సురేశ్, డిసిఓ కిరణ్ కుమార్, పాలకవర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తా ..

## మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు



పాపన్నపేట, మార్చి 24 (జనంసాక్షి) : అభివృద్ధిలో మెదక్ నియోజకవర్గాన్ని ముందు వరుసలో ఉంచుతానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వ్యాఖ్యానించారు. మంగళవారం ఎల్లాపూర్ గ్రామంలో నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. పొడ్చన్ పల్లి గ్రామంలో 48 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను,పాపన్నపేట లోని ఓ వేడుక మందిరంలో ఆయా గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ 47 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీఓ విష్ణువర్ధన్,హౌసింగ్ పీడీ మాణిక్యం,డీఈ ప్రసన్న,ఏఈ అరుణ్ ప్రసాద్ గౌడ్,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నీరుడి వెంకటేశం,సర్పంచులు పుట్టి శేఖర్,ఏసు (వెంకయ్య),పావని నరేందర్ గౌడ్,చెట్టుకింది శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు ప్రభాకర్ రెడ్డి,శెట్టి శ్రీకాంత్,ప్రశాంత్ రెడ్డి,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# రత్నాపూర్‌లో సీసీ రోడ్ల పనులు ప్రారంభం

న్యాల్ కల్, మార్చ్ 24, (జనం సాక్షి) : మండలంలోని రత్నాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ పవిత్ర సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. నియోజకవర్గపు అభివృద్ధి నిధులు రూ:5లక్షలు, జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ:5 లక్షలతో పనులను ప్రారంభించారు. గ్రామంలో 100 మీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టనున్నారు. కార్యక్రమంలో జార్జ్, శంకర్, వార్డు సభ్యులు, అధికార, విపక్ష పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# కోహెడలో కొలువుదీరిన అయ్యప్ప స్వామి




కోహెడ మార్చి 24:(జనంసాక్షి ):- మండల కేంద్రం లో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయం లో సోమవారం రాత్రి మండలంలోని వేల సంఖ్య లో అయ్యప్ప స్వామి భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి సేవలో భక్తులు ఆలయ నిర్మాణం మొదలు నుండి నేటి వరకు సాగిన ఈ నిర్మాణం లో గురు స్వామి ఉన్ని కృష్ణన్ నాంభూద్రి వారి ఆధ్వర్యంలో సాగిన ఈ ఆలయ నిర్మాణంలో, అలాగే స్వామి వారి బంగారు విగ్రహం ఆలయం లో ప్రతిష్ట వరకు అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాలు పంచుకొని నిర్మాణం పూర్తి అయి స్వామి కొలువు దీరేవరకు సేవ చేసి అలాగే పడి పూజ లో సైతం పాల్గొని స్వాములు భక్తి పారవశ్యంలో తరించి పోయారు. గత నాలుగు రోజులపాటు సాగిన ఆలయములో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట వరకు జరిగిన నాలుగు రోజులు అత్యంత ఆడంబరంగా జరిగిన ప్రతిష్ట కన్నుల పండుగగా సాగింది.ప్రతి రోజు భక్తుల కు అన్న దాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి భజనలు, సంకీర్తన లతో భక్తులు, ప్రజలు పులకించిపోయారు. అయ్యప్ప భక్తులు, ప్రజల విరాళాలతో స్వామి ఆలయం కేవలం ఏడాది లో పూర్తి కావటం చాలా శుభ పరిణామం అని గురు స్వామి అన్నారు. భక్తులు స్వామి కొబ్బరికాయ లు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజు స్వామి వారి పడి పూజ తో కార్యక్రమం పూర్తి అయింది. ఈ సేవ కార్యక్రమాలలో స్వామి మాల దారులు,భక్తులు వివిధ గ్రామాల నుండి ప్రజలు వేల సంఖ్యలో పాల్గొని స్వామి సేవలో తరించి పోయారు.ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పల్లె నిద్ర పోస్టర్స్ ఆవిష్కరించిన ఎస్సై నందికర్

గద్వాల టౌన్ మార్చి 24 జనంసాక్షి

ధరూర్ మండలం మార్లబీడు గ్రామంలో బీమ్ దీక్షలో భాగంగా ఈనెల 29న జరిగే పల్లె బస్తీ నిద్ర కార్యక్రమం పోస్టర్స్ ను ధరూర్ ఎస్సై నందికర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్షరం ఆరోగ్యం ఆర్థికం అనే నినాదంతో దేశంలో కుల మతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగు నింపడం కోసం గొప్ప ఆశయంతో ఈ స్వేరో సంస్థని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్థాపించారని మనిషి జీవితం మారాలంటే కేవలం విద్యతోనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు సుధాకర్,కృప,నవీన్,తిమ్మప్ప,కృప,నవీన్,ఆనంద్ మార్లబీడు స్వేరో నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూసారం ఆధారంగానే ఎరువుల వాడకం ఎంతో కీలకం : ఏడిఏ



న్యాల్ కల్, మార్చ్ 24, (జనం సాక్షి) : భూసారం ఆధారంగానే రైతులు అవసరం మేరకు ఎరువుల వాడకాన్ని వినియోగించాలని, మట్టిలో ఉన్న భూసారాన్ని మించి ఎరువులను వాడకం ఎంత మాత్రం సరికాదని, పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపనుందని జహీరాబాద్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి బిక్షపతి స్పష్టం చేశారు. మంగళవారం న్యాల్ కల్ లోని ఓ రైతు పొలంలో మట్టి నమూనాలను సేకరించి రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రెవెన్యూ గ్రామం నుండి10 చొప్పున మట్టి నమూనాలను సేకరించి రైతులకు మట్టి ఆరోగ్య కార్డులను అందజేయడం జరుగుతుందని సూచించారు. మట్టి ఆరోగ్య కార్డుల ఆధారంగానే వ్యవసాయ సీజన్ లో అవసరం మేరకు ఎరువులను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఏఈఓ హీనా రాథోడ్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# "పెట్రోల్ బంకుల్లో బారులు తీరిన జనం"

## - నో స్టాక్ బోర్డులతో దర్శనమిస్తున్న పెట్రోల్ బంకులు



చేర్యాల (జనంసాక్షి) మార్చి 24 : సిద్దిపేట జిల్లా చేర్యాల మండల వ్యాప్తంగా పెట్రోల్ బ్యాంకుల్లో నో స్టాక్ బోర్డులు ప్రత్యక్షం అయ్యాయి. కొన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ స్టాక్ లేకపోవడంతో బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు వేశారు. స్టాక్ ఉన్న ఓ ఇండియన్ బంకులో బైక్ లు, బాటిల్స్ తో పెట్రోల్ కోసం బంకుల వద్ద పెద్ద ఎత్తున జనం బారులు తీరారు. ఈసందర్భంగా వాహనదారులు మాట్లాడుతూ.. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంతో పెట్రోల్ డీజిల్ కొరత వల్ల సామాన్య ప్రజలు రైతులు వాహనదారులము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలో యుద్ధాలు ఆపివేసి శాంతి చర్చలు జరిపి ప్రజలను రక్షించాలని కోరారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రోహిత్



**మెదక్, మార్చి 24 (జనంసాక్షి) :** మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెదక్ మండలం, మెదక్ పట్టణానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు చికిత్స చేయించుకునేందుకు సీఎంఆర్ ఎఫ్ కింద ఆర్థిక సాయం అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు తోడుపునూరి చంద్రపాల్,గూడూరి కృష్ణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాదర్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్ మున్సిపల్ కౌన్సిలర్లు తోడుపునూరి శివ రామకృష్ణ, గంట సంపత్, శశాంక్, మన్సుర్,హరిత, నర్సింలు జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ చౌదరి, బొజ్జ పవన్,మ్యాడం బాలకృష్ణ, గూడూరి ఆంజనేయులు సలీం,హాఫిజ్ మొల్సబ్,సమీ మంగ మోహన్ గౌడ్,ప్రశాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి,హంజద్,ముత్యంగౌడ్ ఉమర్,హమీద్ మహేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ , శంకర్ గౌడ్,నిఖిల్,ఖాలేక్, తాహెర్, రియాజ్, కొండా శ్రీను గుప్తా, బాలరాజ్, దిలీప్ ఏఎస్పి మహేందర్ డిఎస్పి ప్రసన్న కుమార్ ఇతర ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.



# ది మాస్టర్ మైండ్స్ హైస్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**నల్లగొండ ప్రతినిధి (జనంసాక్షి) :** నల్గొండ పట్టణంలో ది మాస్టర్ మైండ్స్ హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి కే. అరుణదతి హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం అందించారు. విద్య ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆమె సూచించారు. మాస్టర్ మైండ్ హైస్కూల్ చైర్మన్ గుండెబోయిన జానయ్య యాదవ్ ప్రసంగిస్తూ, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. వారి భవిష్యత్తు విజయాల కోసం ఆశీర్వదించారు. గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో యూకేజీ, ఐదవ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు అందించిన ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ముగింపులో యూకేజీ (39), ఐదవ తరగతి (18) విద్యార్థులకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ వేడుక విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు జి. వెంకటేష్, క్రిస్టోఫర్, అరుణజ్యోతి, విజయనిర్మల, రుచిత,నూర్, అశ్విని, ఆస్మా, సనోబర్, దివ్య,స్వర్ణ,హేమలత, తల్లి దండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బీదర్‌కు తరలిస్తున్న ఇసుకను అడ్డుకున్న పోలీసులు

### రూ.20 వేల జరిమానా విధించిన తహసిల్దార్ ప్రభువులు



**న్యాల్‌కల్, మార్చ్ 24, (జనంసాక్షి) :** ఎలాంటి అనుమతులు లేకుండా జహీరాబాద్ నుండి కర్ణాటకలోని బీదర్‌కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ లారీని స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం తెల్లవారు జామున ఎస్సై సుజిత్, పోలీస్ బృందంతో కలిసి జహీరాబాద్ – బీదర్ రోడ్డు, గంగువార్ ప్రధాన కోడలి వద్ద మాట వేసి ఇసుక లారీని అడ్డుకున్నారు. టీఎస్ 05, 73 27 లారీలో దాదాపు 45/50 టన్నుల సామర్థ్యం గల ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా బీదర్ కు తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. స్థానిక తహసిల్దార్ ప్రభువులు ఆదేశం మేరకు కేసు నమోదు చేశారు. ఎస్సై ఇచ్చిన సమాచారం మేరకు విచారణ చేపట్టిన అనంతరం లారీ యజమానిపై రూ:20 వేల జరిమానా విధించినట్లు తహసిల్దార్ తెలిపారు.

# ఆర్టిజన్ కార్మికుల డిమాండ్‌ల సాధన కోసం చేపట్టిన ధర్నా విజయవంతం చేయండి

**నారాయణపేట మార్చి 24(జనంసాక్షి) :** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయం మేరకు ఈ నెల 26 నుండి 30 వరకు అన్ని జిల్లా కేంద్రాల్లో డివిజన్ కార్యాలయాల ముందు ఆర్టిజన్ కార్మికుల డిమాండ్ల సాధన కోసం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా అందరూ కార్మికులు పాల్గొని మేము డివిజన్ విద్యుత్తు కార్యాలయాల ముందు ధర్నాలో పాల్గొనాలని రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది ఈ తలుపులు భాగంగా మంగళవారం రాష్ట్ర నాయకులు నారాయణపేట ఎస్.ఈ. నవీన్ కుమార్ కు తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ ఎంప్లాయిస్ జే.ఏ.సి. రాష్ట్ర నాయకులు స్థానిక ఆర్టిజన్ కార్మికులతో కలిసి వినతి పత్రం సర్కిల్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల డిమాండ్ల పరిష్కారానికై తమ పోరాటం కొనసాగుతుందని ఎస్సి దృష్టి కి తీసుకువచ్చారు. తమ భవిష్యత్ కార్యాచరణను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. శాంతియుతంగా ఆర్టిజన్ కార్మికులు డివిజన్ కార్యాలయంలో ధర్నాలో పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోకన్వీనర్ చంధర్ సింగ్, కన్వీనర్ వెంకటన్న ,ఉమ్మడి జిల్లా చైర్మన్ జాకి, కన్వీనర్ దిల్ దార్, లక్ష్మీ కాంత్, జె.వెంకటేష్ , వినోద్ , శ్రీధర్ , రమేష్, రాములు ,తిరుపతి రెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామ్ జన్మదిన సంస్కారం

**గాయత్రీ పరివార్ కు విరాళం అందించిన శ్రీరామ్**



**కొండమల్లేపల్లి, మార్చి 24 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ తమ హిందూ సంప్రదాయ ప్రకారం జన్మదిన సంస్కారం వివాహ సంస్కారం నిర్వహించుకోవాలని గాయత్రి పరివార్ నిర్వహకులు చంద్రమౌళి అన్నారు. కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన గాయత్రి టైలర్స్ నిర్వాహకులు గాజుల కుశాల్ అజిత దంపతుల కుమారుడు శ్రీరామ్ జన్మదిన సంస్కారాన్ని గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో ప్రజ్ఞాపీఠ్ వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి నిర్వాహకులు వింజమూరు చంద్రమౌళి గాయత్రి మంత్రం, మృత్యుంజయ మంత్రంతో శ్రీరామ్ ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సంప్రదాయ ప్రకారం జ్యోతి వెలిగించి జన్మదిన సంస్కారాన్ని నిర్వహించుకోవాలన్నారు. జ్యోతి వలె వెలుగుతూ దినదిన అభివృద్ధి చెందాలన్నారు. సన్మార్గంలో ప్రయాణిస్తూ ఆదర్శంగా జీవించాలన్నారు. ప్రతి జన్మదినం సందర్భంగా శ్రీరామ్ తను దాచుకున్న డబ్బులను అంశధానంగా గాయత్రి పరివారకు అందించడం అభినందనీయమన్నారు. శ్రీరామ్ తను దాచుకున్న 5వేల రూపాయలను గాయత్రీ పరివార్ కు అందించారు. శ్రీరామ్ ను ఆదర్శంగా తీసుకొని పిల్లలు డబ్బులను పొదుపు చేయాలని, దాన గుణాన్ని కూడా కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వింజమూరు విజయలక్ష్మి చంద్రమౌళి, ఏరుకొండ రాము, మారం వెంకటేశ్వర్లు, వాసు, మంజుల, వాణి పాల్గొన్నారు.

# చెట్టుకు ఉరివేసుకొని వృద్ధుడు ఆత్మహత్య



**రేవల్లి, మార్చి 25 (జనంసాక్షి) :** అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్యం సహకరించక మనస్థాపంతో ఇంటి పక్కన ఉన్న కానుగ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఏదుల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రేవల్లి మండల హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు గొల్లపల్లి గ్రామానికి చెందిన వీరపాగ చిన్నయ్య తండ్రి గాలయ్య (80), కులం ఎస్సీ–మాదిగ, గత 04 నెలలుగా అనారోగ్యంతో బాధపడుతుండేవాడు, తన ఆరోగ్యం గురించి మనస్థాపం చెంది మంగళవారం 24.03.2026 రోజు మధ్యాహ్నం 12 గం.లకు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి పక్కన ఉన్న కానుగ చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడు. మృతుని కొడుకు వీరపాగ రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేవల్లి మండల హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**మాడుగులపల్లి, మార్చి 24( జనం సాక్షి):** మండల కేంద్ర సమీపంలోని కుక్కడం సాల్వెన్సీ మిల్లు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నిమ్మ నాగయ్య అనే వ్యక్తి మరణించారు. మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ సుందర్ నగర్ నాగయ్య మంగళవారం అర్ధరాత్రి దాటాక సుమారు 01:00 గంటల సమయంలో మాడుగులపల్లి నుండి మిర్యాలగూడ వైపు కాలినడకన వెళ్తున్నారు ఈనది సొంత ఊరు గుర్రప్పగూడెం గ్రామం ఈ క్రమంలో కుక్కడం సాల్వెంట్ మిల్లు వద్దకు చేరుకోగానే, మిర్యాలగూడ వైపు వెళ్తున్న ఒక గుర్తు తెలియని వాహనం అతడిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగయ్య అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య నాగమణి, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.